

# శోభా దేవి

చందూరి నాగేశ్వరరావు

★

"శోభా!"

"ఓయ్."

"శోభా!"

"ఎందుకా పిలుపు?"

"కారణం తెలీదు. 'శోభా, శోభా' అని ఒకటికి పదిసార్లు అనడం నాకు ఆనందహేతువు అవుతోంది."

"మీరూ వుద్దేశరహితమధున విషయాల్నుంచి ఆనందాన్ని పొందడానికి ప్రయత్నిస్తున్నారా?"

"లేదు...లేదు..."

"దేవీ!"

"ఆ."

"ఈ కాఠిన్యలోకంలో కరకుకత్తుల మధ్య మీ అమృతదృష్టులే నాకు శరణ్యం".

"ఊ."

"మీ కరుణాపూరిత వీక్షణాలలో నా దివ్య హర్మ్యాలు నిర్మించుకుంటున్నాను. రో—పెదవులమీద చిందులాడే మీ చిరునవ్వు నా సిరి సంపద..."

"ఛీ—పైత్యం బాగా వరట బట్టింది."

"దేవీ, పైత్యమా?"

"కవిత్వమంతా పైత్యంకాక మరేమిటి?"

"శోభా దేవీ!"

"ఎందుకు?"

"చెప్పమంటారా?"

"నిస్సందేహంగా చెప్పండి."

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను."

"శబ్దంలో వ్యక్తం కాని సున్నితభావాన్ని, మాటలతో అపవిత్రంచేస్తేగాని తృప్తిపడని దౌర్బల్యం, మీకు ప్రాప్తించింది. మీరు పతితులు."

"అంచేత?"

"జీవిత ప్రవాహంలో మునకలువేస్తూ నాలుగు అడుగులు ముందుకి సాగడమే మీ ఘనకార్యం.."

"చక్కగా సెలవిచ్చారు."

"ఎంతకోపం!"

"ఇన్నాళ్ళూ పాడుగుడికి మొక్కాను."

"అమాత్రపు సరాగం వోపలేకపోతే ఎలా— భావనాభాష పడుగు పేకలని మీకు తెలీదు గనకనా!"

"మీరొక విచిత్రవ్యక్తి."

"అలాగే! నేను మబ్బుల వెనకాలకి వెళ్తున్నాను—వెంట వస్తారుగదూ!"

శోభాదేవి నవ్వుల గలగల అలారం మోతతో శ్రుతి కలిపింది.

---

## చక్కని అవకాశం



"మనకంటె అలాంటిజంతువులదే అదృష్టం సుమీ"

"ఔనాను-నేనే ఆ కుక్కనై ఉంటే——"